తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
07 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :



## మాదకద్రవ్యాల వాడుకను నివారిద్దాం

- ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు
- డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్ ఎడ్యుకేటర్ గౌతమి

**బిజినపల్లి, నవంబర్ 6(జనంసాక్షి):**
బిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల (అటానమస్)లో బుధవారం మిషన్ పరివర్తన్- నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలను వాడకంలో నివారించుటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ వై గౌతమి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు గూర్చి వివరిస్తూ ఎవరైనా మత్తుకు బానిసై మానకుండా ఉంటే వారిని మా అవగాహన సెంటర్ కు తీసుకొని వస్తే వారిని మాదకద్రవ్యాలను వాడకుండా వాటికి దూరంగా ఉండేటట్లు అవగాహన కల్పిస్తామని విద్యార్థులకు తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే జీవితం చిత్తవుతోందని ఉన్నత చదువులు చదవడానికి అవరోధం ఏర్పడుతుందని మాదకద్రవ్యాలు వాడితే కఠినతరమైన శిక్షలు ఉన్నాయని కావున విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా మీ పక్క వాళ్ళు మీ ఇంట్లో వాళ్ళు వాడుతూ ఉంటే వాటి వలన కలిగే అనర్థాల గురించి పడే శిక్ష గురించి వివరించి వారికి అవగాహన కల్పించి వాటికి దూరంగా ఉండేటట్లు మీ పాత్ర వహించాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారి డాక్టర్ సి నాగరాజు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి డి శివ, అధ్యాపక బృందం పద్మజ, సుష్మ రాధ, స్వప్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే

## వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక వివరాల సేకరణ
## 175 కుటుంబాలు ఒక బ్లాకుగా వర్గీకరణ



**నారాయణఖేడ్: నవంబర్ 6 (జనంసాక్షి)**
ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర వివరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో ఉదయం నుంచే ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతంలో ఇంటింటికి తిరిగి కుటుంబాల సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సర్వేలో ఎన్యుమరేటర్లు తో పాటు కాసేపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పాల్గొన్నారు. ప్రతి పదిమంది ఎన్యుమ రేటర్లకు ఒక పరిశీలకుడు చొప్పున 850 మందిని ప్రభుత్వం నియమించింది. ఎన్యుమరేటర్లలో 32 వేల మంది టీచర్లు ఉన్నారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లకు, పరిశీలకులకు, పర్యవేక్షణ అధికారులకు విడతలవారీగా జిల్లా కలెక్టర్లు శిక్షణ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే టీచర్లు మధ్యాహ్నం భోజనం తర్వాత సర్వే ప్రక్రియను ప్రారంభించారు. సర్వే ప్రక్రియలో ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందితోపాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, గెస్ట్ టీచర్లను సైతం నియమించారు.

ఈ సర్వే రెండు భాగాలుగా సాగుతుంది. మొదటి విభాగం(పార్ట్-1)లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించిన ప్రశ్నలుంటాయి. సాధారణ వివరాలు, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూమి, రిజర్వేషన్లు, రాజకీయాలు, వలసలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. రెండో విభాగం (పార్ట్-2)లో కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ప్రశ్నలుంటాయి. రుణాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, పశు సంపద, స్థిరాస్తి, రేషన్ కార్డు, నివాసగృహం, తాగునీరు తదితర ప్రశ్నలు అడుగుతారు. సర్వే ప్రశ్నావళిలో 75 ప్రశ్నలుండగా... ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు.

పూర్తి వివరాలు సేకరణ 10లో..

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో
# నిందితునికి 6 నెలల జైలు శిక్ష



### డీఎస్పీ లింగయ్య వెల్లడి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిదితుడు ఆంజనేయులు 6నెలల జైలు శిక్ష 10 వేల జరిమానా విధిస్తూ నారాయణపేట జడ్జి ఉమర్ తీర్పు చేసారని డిఎస్పీ ఎన్.లింగయ్య బుధవారం వెల్లడించారు. మరికల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను నిందితుడు కన్ననూర్ గ్రామానికి చెందిన మాలే ఆంజనేయులు 15 సంవత్సరాల మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి మీ తల్లిదండ్రులకు గొడవ పడతారు వారి ఆరోగ్యం బాగాలేదని, నాతో వస్తే పని చూపిస్తానని చెప్పి మైనర్ బాలికను అర్ధరాత్రి హైదరాబాద్ కు తీసుకువెల్లాడని డిఎస్పీ తెలిపారు.అక్కడి నుండి నాందేడ్ రైలులో నిజామాబాద్ వెళ్లగా అక్కడ రైల్వే పోలీసులు పట్టుకొని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా అప్పటికే తమ కూతురు ఇంట్లో లేదు అని అంతా వెతికి కనిపించలేదని తండ్రి ఫిర్యాదుపై మరికల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మురళి గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేశారనీ అనంతరం అదనంగా కిడ్నాప్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ నమోదు చేయగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సురేష్ కోర్టులో వాదనలు వినిపించగా ప్రిన్సిపల్ జే ఎఫ్ వి ఎం నారాయణపేట జడ్జ్ ఎండి ఉమర్ ఉమర్ నేరస్థునికి ఆరు నెలల జైలు శిక్ష తో పాటు 10, వేల జరిమానా విధించడం జరిగిందని డిఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ బాల ఈరప్ప హనుమంతు ఎచ్ జి, ఏ ఎస్సై కోర్టు లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సురేష్ లను డీఎస్పీ అభినందించారు.

### 20 సంవత్సరాల దీర్ఘకాలం పెండింగ్ సమస్య
# ప్రజావాణితో పరిష్కారం

**ఎట్టకేలకు రైతుకు పట్టాదార్ పాస్ పుస్తకం జారీ**

**కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపిన రైతు తాళ్ల రాములు**





**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
హాన్వాడ మండలం పేరారం గ్రామంకు చెందిన రైతు తాళ్ళ రాములు సుమారు 20 సంవత్సరాల క్రితం కొండన్న అనే వ్యక్తి దగ్గర వ్యవసాయ భూమి కొని సేద్యం చేసుకుంటున్నాడు. హన్వాడ మండలం గుండ్యాల గ్రామంలో సర్వే నంబర్ 387/ఇ/3/2లో 10 గుంటలు, సర్వే నంబర్ 387/ఇ/2/2 లో 10 గుంటలు, మొత్తం 20 గంటల భూమికొని సేద్యం చేసుకున్నప్పటికీ తాళ్ళ రాములు పేరుపై భూ యాజమాన్య హక్కులు కల్పించలేదు. గత 20 సంవత్సరాలుగా తహశీల్దార్ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరిగి నప్పటికీ ఆ రైతులకు న్యాయం జరగలేదు. తన సమస్యను ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన 15 రోజుల్లోనే జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు రెవెన్యూ అధికారుల ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్య పరిష్కరించి రైతు తాళ్ళ రామలుకు పట్టాదార్ పుస్తకం జారీ చేశారు. రైతు తన సమస్య పరిష్కారం అయిందన్న ఆనందంతో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై జిల్లా కలెక్టర్ కు, అదనపు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశాడు.



## ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 06 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సామజిక, విద్యా, ఉగ్యోగ, రాజకీయ మరియు కుల గణనలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే చేస్తు న్న తీరును పరిశీలించి ఇంటి యజ మానులతో మాట్లాడారు. ఈ సందర్బ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజ కీయ మరియు కుల సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని జిల్లా లో విజయవంతంగా నిర్వహించేం దుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో మహిపాల్

**కొల్చారం (జనం సాక్షి)**

కొల్చారం మండలంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ పర్యటించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం తూకం ప్రారంభించి వెనువెంటనే లారీల ద్వారా ధాన్యం బస్తాలను తరలించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, సివిల్ సప్లై డిటి ప్రణతి, ఆర్ఐ ప్రభాకర్, సొసైటీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

### మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు

**చారకొండ, నవంబరు 6 (జనంసాక్షి)**



మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గుండె వెంకటయ్యగౌడ్ వృత్తిలో భాగంగా బుధవారం తాటి చెట్టు ఎక్కి కల్లు తీసి కిందికి దిగ తున్న సమయంలో ప్రమాదవశత్తు కాలు జారి కిందపడి పోయాడు. దీంతో వెంకటయ్యగౌడ్ నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్సులో చికిత్స కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.



## శ్రీనివాసుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట నవంబర్ 6(జనం సాక్షి).**

పార్టీ శ్రేణులతో కలసి బుధవారం శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందించడంతో పాటు వేద ఆశీర్వాదం అందజేశారు. తదానంతరం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలసి, టీటీడీ చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కసాల బుచ్చిరెడ్డి, మామిళ్ళ రాజేందర్, కొండల్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి,సుధీర్ రెడ్డి,ముద్ద నాగ్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

### సిఐ శివశంకర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సరిహద్దు చెక్ పోస్ట్‌ల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక నుంచి గింజ ధాన్యం రానియోద్దని నారాయణపేట డి ఐ.శివశంకర్ ఆదేశించారు. బుధవారం ఉదయం నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్‌ను సిఐ శివశంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాబోయే ఖరీఫ్ కొనుగోలులో వరి ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాకి రాకుండా నివారించేందుకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లా కేంద్రానికి వరి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెక్పోస్టు దగ్గరే ఉండి పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనా నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు.చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.



24/7 డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎస్సై బాలయ్య, కానిస్టేబుల్ సంతోష్, రెవెన్యూ అధికారి, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై వెంకటేశ్వర్లు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట ఎస్సై.వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చినాయి అని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అనీ తెలిపారు. మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని అన్నారు. మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పిసి సంతోష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గుట్ట మైనింగ్ త్రవ్వకాల నిలిపి వేసిన ఫారెస్ట్ అధికారులు

**అచ్చంపేట నవంబర్ 6, (జనంసాక్షి)**



నియోజకవర్గ పరిధిలోని, బల్మూర్ మండలం, మైలారం గ్రామంలో జరుగుతున్న మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని మైనింగ్ సంస్థ సిబ్బంది, సైట్ ఇన్చార్జి వేణుగోపాల్ కు ఉత్తర్వులు ఇచ్చినట్లు లింగాల ఫారెస్ట్ రేంజ్ అధికారి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మైలారం గ్రామ గుట్టమీద గత కొద్దీ రోజులుగా ఈకొ సెన్సిటివ్ జోన్ లో మైనింగ్ త్ర వ్వకాల ను జ మైలారం గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం నాడు మైనింగ్ జరుగుతున్న గుట్టపైకి వెళ్లి పనులను ఆపడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ అధికారి ఈశ్వర్ తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈకో సెన్సిటివ్ జోన్ కు కిలోమీటర్ నుండి పది కిలోమీటర్ల వరకు ఎలాంటి త్రవ్వకాలు జరపరాదని, మైలారం గుట్టపై జరుగుతున్న త్రవ్వకాలు ఈకో సెన్సిటివ్ జొన్ పరిధిలోకి వస్తుందా రాదా అని విచారణ చేపడుతున్నామని, ఉత్తర్వులు వచ్చేవరకు త్రవ్వకాలను నిలిపివేయమని సైట్ ఇన్చార్జి వేణుగోపాలకు మౌఖిక ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రేణుక, బీట్ ఆఫీసర్లు రాజు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## వరిపంట పరిశీలించిన ఏవో తనుజ

**చారకొండ, నవంబరు 6 (జనంసాక్షి)**

మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లిలో రైతులు సాగు చేసిన వరిపంటను బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారి తనూజ పరిశీలించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే రైతు వేసిన బీపీటీ 3082 అనే కొత్త రకం వరి పంటను సాగు చేయడంతో ఆపంటను పరిశీలించారు. ఎకరం 20 గుంటల భూమిలో బీపీటీ 3082 రకం వరి పంటను సాగు చేయడంతో పంటకు ఎలాంటి తెగులు, పురుగులు ఆశించలేదని ఏలాంటి మందులు, ఎరువులు కూడా వాడకుండా ఎకరాకు 35. క్వింటాళ్లు దిగుబడి వస్తుంది రైతు శ్రీనివాస్ ఏవో తనూజకు వివరించారు.. కార్యక్రమంలో ఏఈవో మహేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొల్లంపల్లి దర్గా వద్ద సర్వధర్మ సమ్మేళనం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలం కొల్లంపల్లిలో హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ హుస్సేనీ దర్గా550వ వార్షిక ఉర్స్ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా 7న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సర్వమత సమ్మేళనం పిఠాదిపతులు సయ్యద్ షా కలీముల్లా హుస్సేనీ సజ్జదా నాషిన్ బర్గా జలాలియా గోగి షరీఫ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సజ్జదా దర్గా ఖతాలియా కొలంపల్లి వారసుడు మౌలానా సయ్యద్ అహ్మద్ హుస్సేనీ అష్రఫీ జలాలీ బుధవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, మైనార్టీ కమిషన్ చేర్మెన్ తారిఖ్ అన్సారీ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్ , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ , గుర్మిట్కల్ ఎమ్మెల్యే శరణ్ గౌడ, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జమియత్ ఉలేమా ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాఫీజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబీర్ తోపాటు వివిధ మతాల పిఠాది పతులు, రాజకీయనాయకులు సామాజిక మత పెద్దలు, సాధు సంతులు మషాయిఖిన్ పండితులు పాల్గోంటున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు



# కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్

- వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతం పకడ్బందీగా చెక్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో నవంబర్ 06 (జనంసాక్షి)**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తేమ శాతం పకడ్బందీగా చెక్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మదనాపురం మండల పరిధిలోని గోపన్ పేట, ఆత్మకూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కలెక్టర్ స్వయంగా డిజిటల్ కాలిబర్ మీటర్ ద్వారా సన్నాలను టెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తాలు చెక్ చేసే విధానాన్ని ప్రతి ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి తెలుసుకోవాలన్నారు. తాలు చెక్ చేసే విషయమై పీపీసీ ఇంచార్జులకు అందరికి మరోసారి సమగ్రంగా ట్రైనింగ్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఈరోజు సాయంత్రానికి హార్వెస్టర్ లందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని, వరి కోతల అంశంపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి మిల్లర్లు అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు.

### కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న కలెక్టర్

ఆత్మకూరు మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఆభరణాలు ఊరేగింపులో పాల్గొన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వామి వారి కండువాతో కలెక్టర్‌ను ఊరేగింపులోకి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, సివిల్ సప్లై డిఎం ఇర్ఫాన్, డిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ చంద్ పాషా, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ రహ్మాతుద్దీన్

**మాగనూర్ నవంబర్ 6 (జనం సాక్షి):**

మండల కేంద్రంలో బుధవారం ఓఎంఈఎస్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు కార్యక్రమాన్ని ఎంపీడీవో రహ్మాతుద్దీన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా ఎదగాలని, సామాజికంగా బలపడాలని అన్నారు. అందుకోసం మా సంస్థ నైపుణ్యం పెంచుకునేందుకు 4 నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో రహ్మాతుద్దీన్ మాట్లాడుతు ఈ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ జగదీశ్వరి, సంస్థ మండల కో ఆర్డినేటర్ శాంతప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, సభ్యులు అనసూయ, నీలమ్మ, సావిత్రమ్మ, నర్సమ్మ, వెంకటమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు

# సర్వేలో ముస్లింలు బీసీ-ఈలో నమోదు చేసుకోవాలి

## మాజీ జెడ్పీకోఆప్షన్ మెంబర్ ఎండి. ఉస్మాన్



**వనపర్తి,నవంబర్06(జనంసాక్షి):**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలందరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని వనపర్తి మాజీ జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి. ఉస్మాన్ కోరారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 33 పేజీల సమగ్ర కుటుంబ సర్వే ఫారంలో బీసీ-ఈలో గల 14 ముస్లిం కులాలు, 64 ఉపకులాలకు చెందిన ముస్లింలు తప్పకుండా బీసీ-ఈ కింద తమ కుటుంబ సభ్యులందరి వివరాలను ఇంటికొచ్చే సర్వే అధికారులకు తెలియ జేయ్యాలన్నారు. అదేవిధంగా బీసీ-ఈ పరిధి లోకి రాని 10 ముస్లిం కులాలు, 19 ఉప కులాలవారు ఓసీ కాలం నందు నమోదు చేసుకోవాలని సూచించారు. లేని యెడల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలు అన్ని విధాలా నష్ట పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం లోని ముస్లిం సోదరులందరూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# పొరపాట్లు జరగకుండా ఇంటింటి సర్వే నిర్వహించాలి

**మాగనూర్ నవంబర్ 6 (జనం సాక్షి):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలనీ మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్వేను ఎంపీడీవో రహ్మాతుద్దీన్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎనుమరేటర్లు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ ,కుల సర్వే ఈరోజు మొదటి రోజు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. మాగనూరు మండలంలో 51 మంది ఎన్యుమరెట్స్ సర్వే చేస్తున్నారనీ తెలిపారు. మొదటి రోజు 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఇళ్ళ జాబితా, స్టిక్కరింగ్ వేస్తారనీ 9వ తేదీ నుండి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రహమతుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదలతో నిండిన ప్రధాన రహదారులు

## ప్రయాణం ప్రమాదకరం పట్టించుకోని అధికారులు

**కోహెడ నవంబర్ 04:(జనంసాక్షి):**

కోహెడ మండల కేంద్రం నుండి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రము అలాగే రెవిన్యూ డివిజన్ కేంద్రమైన హుస్నాబాద్‌కు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రయాణికులకు, వ్యవసాయదారులకు ప్రాణ సంకటంగా మారింది. కోహెడ మండల కేంద్రం నుండి చెంచల్ చెరువుపల్లి, కాచాపూర్ గ్రామాల మీదుగా హుస్నాబాద్ వెళ్లే ప్రయాణికులకు ప్రయాణం ప్రమాదకరంగా మారింది. అలాగే శ్రీరాములపల్లి, పరివేద గ్రామాల మీదుగా వెళ్దాం అనుకున్న ఆ దారి పరిస్థితి కూడా అదే విధంగా మారింది. అలాగే మూలమలుపుల వద్ద భారీగా పెరిగి ఉన్న చెట్ల పొదలతో, ముళ్ల చెట్లతో గుబురుగా పెరిగి రోడ్డంతా మూసుకొని పోవడంతో ఎదురుగా ఎలాంటి వాహనం వస్తుందో తెలియక ప్రయాణికులు ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సదరు శాఖ అధికారులను సమన్వయం చేసి రహదారి చుట్టుపక్కన ఉన్న చెట్ల పొదలను ముళ్ళ కంపలను తొలగించాలని ప్రయాణికులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో యాక్సిడెంట్ జరిగిన కానీ రహదారి చుట్టూ ఉన్న చెట్లను తీయలేదు. అలాగే ఉండటం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన మాగనూర్ పాఠశాల విద్యార్థులు

**మాగనూర్ నవంబర్ 6 (జనం సాక్షి):**

ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి ప్రతిభ కనబరిచారని పిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహబూబ్ నగర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరు విద్యార్థి నిహారిక (9వ తరగతి) లాంగ్ జంప్‌లో మొదటి స్థానం,శ్రావణి (9వ తరగతి) డిస్కస్ త్రో లో జిల్లా మొదటి స్థానం అఖిల (9వ తరగతి) 100 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానం శివ (9వ తరగతి) మూడవ స్థానం సాధించి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో అసమాన ప్రతిభ కనబరిచారని అన్నారు. విద్యార్థినిలను ఎంఈఓ మురళీధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.



# హెల్మెట్ ప్రాణాలకు రక్ష

## ప్రముఖ న్యూరో సర్జన్ హోప్ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ మూర్తి

**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 6(జనంసాక్షి):**

సంగారెడ్డి మున్సిపాలిటీలోని హోప్ హాస్పిటల్, తెలంగాణ యువజన సంఘాల సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీ కార్మికుల ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యూరో సర్జన్ హోప్ హాస్పిటల్ అధినేత డా కృష్ణ మూర్తి హాజరై హెల్మెట్‌లను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కార్మికులకు సూచించారు. కార్మికులకు ఆరోగ్యపరమైన రాయితీలు హోప్ హాస్పిటల్ అందిస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కూన వేణు, రఘు హోప్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవస్థాన నిర్మాణాన్ని పరిశీలించిన మాజీ మంత్రి

**వనపర్తి,నవంబర్06(జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని 3వ మున్సిపల్ వార్డు పాతబజార్ రోడ్‌లో పునర్మిస్తున్న వీరాంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణపు పనులను మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లను వెడల్పు చేసిన సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో కొంతభాగం తొలగించాల్సి వచ్చిందని అన్నారు. అయితే కొత్తగా దేవాలయాన్ని పునర్మించాలని ఆలయ



కమిటీ నిర్ణయించగా ఆ నిర్మాణం కోసం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన వ్యక్తిగతంగా రూ .5 లక్షలు వితరణగా అందజేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా నిర్మాణంలో అవసరమైన సహకారాన్ని కూడా అందించారని తెలిపారు. తమ ఆహ్వానం మేరకు వచ్చిన ఆయన పలు సూచనలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీలస్వామి,మాజీ కౌన్సిలర్ వసంతా శ్రీనివాసులు, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,జాత్రు నాయక్, గంధం పరంజ్యోతి, ,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల రాము, లక్ష్మణ్,శివ,తోట,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌ను, వైస్ చైర్మన్‌కు సన్మానం

**శ్రీరంగాపూర్ అక్టోబర్ 6 (జనం సాక్షి)** పెబ్బేర్ మార్కెట్ యార్డ్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డిని మరియు వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డిని శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామస్తులంతా సహకరించాలి

**తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి**



**కొమురవెల్లి (జనం సాక్షి)** కొమురవెల్లి మండలం ఐనాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు అయినాపూర్ గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఐనాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ గత పాలకులు ఎవరూ చేయని సాహసోపేతమైన నిర్ణయాన్ని బీసీ కులగలను ఎన్ని అడ్డంకులు వచ్చిన వాటన్నిటిని పట్టించుకోకుండా ప్రజల సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యను పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి సర్వే నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొంటున్న అధికారులకు గ్రామస్తులందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# ప్రభుత్వ అసమర్ధతతోనే హిందూ దేవాలయాలపై వరుస దాడులు

**భజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్**

**మక్తల్ నవంబర్ 06 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల పరిపాలన కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతతోనే హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయని మక్తల్ బజరంగ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేశారు. మొన్న హిందువుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు నేడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ మందిర్ లో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు తమవైఫల్యం తోనే హిందూ దేవాలయాల పై వరుస దాడులు జరుగుతున్నాయని అన్నారు. భాగ్యనగరంలో హిందువుల మనోభావాలు గాయపరుస్తూ వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతుంటే అరికట్టాల్సిన పోలీసులు ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే విధంగా వ్యవహరించడం అలవాటుగా మారిందని అన్నారు. దాడికి పాల్పడ్డ టెర్రరిస్టులను మతిస్థిమితంలేని వారిగా చిత్రీకరించి, దాడులను మరింత ప్రేరేపించే విధంగా వ్యవహరించడం వల్లే వరుస ఘటనలు చోటుచేసు కుంటున్నాయని అన్నారు. దాడులకు పూనుకుంటున్న దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్



చేశారు. ఉపేక్షిస్తే హిందువుల ఆగ్రహాన్ని చవి చుడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా దుండగులను వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం

**మల్దకల్ నవంబర్ 6(జనంసాక్షి)** మల్దకల్ మండల పరిధిలోని మద్దెలబండ, మల్దకల్ గ్రామలలో మండల పశువైద్యాధికారులు డా యామినిసాయి, డా వినయ్ కుమార్, ఆధ్వర్యంలో బుధవారం ఉచితగర్భకోశవ్యాధి నివారణ చికిత్స శిబిరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 2 గేదెలకు లింగనిర్ధారిత కృత్రిమ గర్భధారణ చేయటం జరిగింది. 4గేదెలు 6ఆవులలో చూలు పరీక్ష ఎదకు రాని పశువులకు పరీక్షించి చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పాడి పశువులలో వచ్చే



గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి అన్నారు. చూడి పశువుల పోషణ పశు గ్రాసాల సాగుపై అవగాహన కల్పించారు. లింగనిర్ధరిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే 90% కంటే ఎక్కువ మేలు జాతి ఆడా దూడలు పుట్టి రైతులకు పశుపోషణ మరింత లాభాసాటిగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా278తెల్లపశు వులు,218 గేదెలకు ఉచిత గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, ప్రగతి, అర్జున్ సింగ్, రామాంజనేయులు, రాము, రమేశ్వరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**టేక్మాల్ నవంబర్ 6 (జనం సాక్షి)** టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట్ గ్రామంలో వరికొనుగోలు కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు, రైతులకు ఇబ్బంది కలగకుండాకా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి, తహసిల్దార్ తులసిరామ్, ఆర్ఎస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాముల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీరంగాపూర్ మాజీ జెడ్పిటిసి

**శ్రీరంగాపూర్ అక్టోబర్ 6 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రం చేపట్టిన రైతులు పండించిన వరిత్ కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రాణాలిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి మరియు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి ఆదేశానుసారం గురువారం రోజున తాటిపాముల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను శ్రీరంగాపూర్ మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరుమార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ రాముల్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా సుప్పరి రమేష్, పెబ్బేరు మండల యువజన నాయకుడు ఎం రాజేష్, వడ్డీ అంజి, తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళా



సంఘం అధ్యక్షురాలు, రైతులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి..!


## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్

**హుస్నాబాద్ (జనంసాక్షి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు పెండింగ్ లో వున్నా స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్యా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా ప్రజల బ్రతుకులు మారడం లేదని, గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇప్పటివరకు




ప్రభుత్వం ఏర్పడి 300 రోజులు గడుస్తున్నా ఐదవ గ్యారంటీ యువ వికాసం పేరు మీద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ అని ఇచ్చిన హామీలను విస్మరించడమే కాక పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వెన్నెముక లాంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాలకు ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంద అన్నారు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఐదవ గ్యారెంటీ యువ వికాసం పేరు మీద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ అని ఇచ్చిన హామీ మరియు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే మొండి వైఖరి వీడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ శాసనసభ్యులను, మంత్రులను రాష్ట్రంలో పర్యటించకుండా ఎక్కడికి అక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, భాను, నవీన్, కల్యాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర క్షేత్ర నిత్య అన్నదానానికి రూ.25 వేల విరాళం

**అచ్చంపేట నవంబర్ 6 (జనం సాక్షి)**

మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తర వరంగా పిలువబడే శ్రీ ఉమామహేశ్వరం దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం బీరం రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.25,116లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పర్యటకులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు

# మాలల మహా పాదయాత్ర గోడ పోస్టర్ ఆవిష్కరణ..!



**హుస్నాబాద్ (జనంసాక్షి):**

అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో మాలల మహాపాదయాత్ర గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం అక్టోబర్ 25వ తేదీ భద్రాచలంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ప్రారంభమైన మాలల మహాపాదయాత్ర ఈనెల 8వ తారీకు రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోకి ఎల్కతుర్తి మండలం బహుపేట గ్రామం వద్ద ప్రవేశించు సందర్భంగా పాదయాత్ర యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధం అని అన్నారు.అంబేద్కర్ దళితుల యొక్క హక్కులను కాపాడడం కోసం ఆర్టికల్ 341 అలాగే 14 ప్రకారం సమానత్వాన్ని సూచించారని, ఈ మతతత్వ పార్టీలు రాజ్యాంగాన్ని రద్దుచేసి మను వాదాన్ని తీసుకురావాలని చేసే ప్రయత్నంలో ఒక దళితుడినే ముందు పెట్టి దళితుల మధ్య చిచ్చు రేగేలా మాలలపై విష ప్రచారం చేపిస్తున్నారని ఆరోపించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి వారు మనకు రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం కోసం నిజమైన అంబేద్కర్ వారసులుగా నియోజకవర్గంలో ఉన్న ప్రతి మాల కుటుంబం స్వచ్ఛందంగా మహా పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్, నియోజకవర్గ మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్, మీడియా ప్రతినిధి బోలుమల్ల సంపత్, మాజీ ఎంపిటిసి పెద్దలు కత్తుల శంకర్, మండల కో కన్వీనర్స్ కామాద్రి రాజశేఖర్, మెండే వెంకటస్వామి, మండల సీనియర్ నాయకులు మాసం కొమురయ్య, మేదిని వెంకటయ్య, కామాద్రి బిక్షపతి, కామాద్రి మురళి, నరసయ్య మంగ రవి, గుజ్జుల వెంకటస్వామి, గడ్డం రమేష్ ,కామాద్రి కార్తీక్, కామాద్రి రాజు తదితర మాల కుల బాంధవులు పాల్గొన్నారు.



## చిలప్ చేడ్ మండలంలో సమగ్ర కుటుంబ సర్వే

### జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

**చిలప్ చేడ్ నవంబర్ 06 (జనంసాక్షి)**

మండల కేంద్రంమైన చిలప్ చేడ్ గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కర్స్ అతికించడం జరిగింది. దీనిని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అర్థమయ్యే విధంగా సమగ్ర కుటుంబ సర్వేలో ఏ విధమైన ప్రశ్నలు అడగాలో ఏఏ కార్డులు పరిశీలించి ఫారం నింపాలో ఎన్నుమరేటర్లకు తగు సూచనలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముసాదిక్, ఎంపీడీవో ఆనంద్, ఏపీవో శ్యామ్ కుమార్, డిఎల్ పిఓ డిప్యూటీ తాసిల్దార్ పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ సాధనకు జేఏసీ కమిటీలు విస్తరణ

## జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్

**చేర్యాల నవంబర్ 06 (జనంసాక్షి):**

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ని విస్తృత పరుస్తున్నామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీని బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం కోసం 2026 సంవత్సరంలోపే ఎట్టి పరిస్థితుల్లో రెవెన్యూ డివిజన్ సాధించి రానున్న రోజుల్లో చేర్యాల అసెంబ్లీ నియోజకవర్గాన్ని సాధించి చేర్యాల ప్రాంతానికి




పూర్వ వైభవం తీసుకురావడం కోసం పూర్తిస్థాయిలో అందరూ భాగస్వాములై జేఏసీని బలోపేతం చేయడానికి ఒక దృఢమైన సంకల్పంతో జేఏసీ పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జేఏసీ కో కన్వీనర్లుగా తోకల ఉమారాణి (బిజెపి), ఒగ్గు రాజు (టిడిపి) రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలుగా పుర్మ ఆగంరెడ్డి (కాంగ్రెస్), అంకుగారి శశిధర్ రెడ్డి (బీజేపీ), అందే బీరయ్య ( ఫార్వర్డ్ బ్లాక్), మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి (కాంగ్రెస్)జేఏసీ అధికార ప్రతినిధులుగా అందె అశోక్ (సీపీఐ), గద్దల మహేందర్ (కాంగ్రెస్) ప్రజా సంఘాలు కుల సంఘాల సమన్వయకర్తలుగా మల్లిగారి యాదయ్య (ఎమ్మార్పీఎస్), బుట్టి సత్యనారాయణ (మాల మహానాడు), బొట్టు శంకర్ (కురుమ సంఘం), బుట్టి బిక్షపతి (షెడ్యూల్ కులాలు), సుందరగిరి భాస్కర్ (ఎమ్మార్పీఎస్)లను జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ ప్రకటించారు.



## మల్కాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

**తూప్రాన్ నవంబర్ 6( జనం సాక్షి):**

మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు పశు వైద్యాధికారి లక్ష్మీ తెలిపారు. వివిధ గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స చేసినట్టు చెప్పారు 60 పైగా ఆవులలో 30 కి పైగా నల్ల పశువులలో చికిత్స చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగాపశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు ఊచితంగా వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు పశు వైద్యాధికారి డాక్టర్ జి లక్ష్మి, సత్యనారాయణ గోపాలమిత్ర పర్యవేక్షకుడు, పశు వైద్య సిబ్బంది, కృష్ణ కుమార్, జూనియర్ వైద్య అధికారి, లింగమూర్తి పశు వైద్య సహాయకుడు,గోపాలమిత్ర అశోక్, శేఖర్ సిబ్బంది జహీదా, కృష్ణ, సత్యనారాయణ, నిస్సార్, పాల్గొన్నారు.

## మాదిగ ధర్మ యుద్ధం మహాసభను విజయవంతం చేయండి

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 6 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణ ఆవరణలో ఎంఆర్పిఎస్ అద్వర్యంలో ఎస్సి వర్గీకరణకు అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీకి పునుకుంటున్న రేవంత రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాదిగల ధర్మ యుద్ధం కార్యక్రమం ఎం.ఆర్పిఎస్ఎంఎస్పి అనుబంధ సంఘాల మాదిగ ధర్మ యుద్ధ మహాసభ విజయవంతం చెయ్యాలని గౌరీ పగా లక్ష్మయ్య అన్నారు, మాట్లాడుతూ..గురువారం పాలమూరు జిల్లా కేంద్రంలోని విజన్ కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న మహా ధర్మ యుద్ధ కార్యక్రమాని రాష్ట్ర నాయకులు మందా కృష్ణ మాదిగ ముఖ్య అతిధులు గ్యాపాల్గొననున్నారు. ఉమ్మడి పాలమూరు మాదిగల నాయకులు ముమ్మడి జిల్లాలో ఉన్న గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని ధర్మ యుద్ధ మహా సభను విజయవంతం చెయ్యాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో బదగని యాదయ్య, కదిరే చంద్రయ్య, మణిగిల్ల రాము, బంగారయ్య మాదిగ, బుచ్చయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## జూపల్లిలో వరికొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏవో తనుజ

**చారకొండ, నవంబరు 6 (జనంసాక్షి)**

మండలంలో జూపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారి తనూజ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి రూ. 2.320, బీ గ్రేడ్ రకానికిరూ. 2,300 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. రైతులు వరి కొన గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఈవో వెంకటయ్య, ఏఈవో సుష్మ, సిబ్బంది భీమయ్య, నాయకులు రాములుయాదవ్, బాలరాజు, జం గయ్యయాదవ్, తిరుపతయ్యచారి. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన సమగ్ర ఇంటింటి సర్వే

### సర్వేలో భాగంగా స్టిక్కర్ల అంటివేత

**కృష్ణ, నవంబర్ 06 (జనం సాక్షి)**

మండలం పరిధిలోని ముడుమాల్, మురహరి దొడ్డి, వివిధ గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారు. హౌస్ లిఫ్టింగ్ షీట్లో ,కుటుంబాలకు ఎన్నేరేటర్లు ఉండే విధంగా బ్లాక్ మ్యాపులను అప్డేట్ చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా బుధవారం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ హౌస్ హెూల్డ్ స్టిక్కర్స్, అతికించారు. ఇంటి సర్వేలో భాగంగా, ఎనుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల యజమానులను గుర్తించి స్టిక్కరింగ్ వేయడం ప్రారంభించారు.కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్వే సిబ్బందిలు తెలిపారు. గ్రామాల్లో సర్వే నిమిత్తం ఇంటి యజమాని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కులగణనకు ప్రజలందరూ సంపూర్ణ సహకరించాలని సర్వే అధికారులు కోరారు. యజమానులు ఇచ్చిన వివరాలను మాత్రమే సంబంధిత ఫ్రొఫార్మాలో పొందుపరిచారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రూడీకరించాలని కృష్ణ మండల ఎంపీడీవో జానయ్య సూచించారు. ఈ సర్వేలో సీనియర్ సహయకులు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బందిలు,తదితరులు పాల్గొన్నారు.



## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెలా చిన్నారెడ్డి

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 6 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని నూతన గృహ ప్రవేశం కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంగం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షులు గంజాయి రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల లింగస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య, ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చటాలపై అవగాహన కలిగి ఉండాలి

**మాగనూర్ నవంబర్ 6 (జనం సాక్షి):**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పారాలిగల్ వాలెంటీర్ హాజమ్మ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ ,సీనియర్ సివిల్ జడ్జి వింద్యా నాయక్ సీనియర్ ఆదేశాలమేరకు బుధవారం మాగనూర్ గ్రామంలోని ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ హాల్లో చైల్డ్ లేబర్, బాల కార్మికులు అంశములపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో హాజమ్మ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవ గాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు మూఢనమ్మకాలు భూ సమస్యలు సైబర్ నేరాలు పట్ల అవగా హన ఉండాలన్నారు. భారత రాజ్యాం గంలో ప్రతి ఒక్కరికి సమాన ఉన్నవి అన్నారు. భారత న్యాయ వ్యవస్థ మరియు రాజ్యాంగం న్యాయం అందరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందని ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరు న్యాయం పొందవచ్చని తెలిపారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ మరియు కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు, అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో సామాజిక రక్షణ ఆంశంపై అవగాహన కల్పించారు. బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు, పథకాల గురించి వివరిస్తూ ప్రపంచంలో 152 మిలియన్ల బాల కార్మికులు ఉండగా 72 మిలియను ప్రమాదకర పనిలో ఉన్నారన్నారు. ఇళ్ల నుంచి



పారిపోయిన బాలలు కార్మికులుగా తయారు కావడానికి గల కారణాలు, బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవానలు, ఆరోగ్యం, విద్యకు విద్యార్థుకు తగిన చైల్డ్ రైట్స్, చైల్డ్ లేబర్ గురించి సంబంధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ సంస్థ సిబ్బంది, ఆశ వర్కర్స్, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులు సైబర్ ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**తూప్రాన్ నవంబర్ 6(జనంసాక్షి):**

రిటైర్ ప్రభుత్వ ఉద్యోగులు ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘ భవనం నందు సైబర్ క్రైమ్ గురించి స్థానిక తూప్రాన్ డిఎస్పి ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగస్తులు సీనియర్ సిటిజన్స్ లకు సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తూ మీ అకౌంట్ నెంబర్ మీ పేరు చెబుతూ పిన్ నెంబర్ చెప్పాలంటూ అడుగుతారని అలాంటి వారికి ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని సూచించారు నేరాలు చేస్తాయని ఆన్లైన్ మోసాలు



జరుగుతాయి అని వాటిపట్ల ఉద్యోగస్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు బ్యాంకులకు వెళ్లేటప్పుడు గానీ ఇతర పనులకు వెళ్లేటప్పుడు సహాయకులను తీసుకెళ్లాలని సూచించారు ప్రస్తుతం జరుగుతున్న నేరాల గురించి వివరించి జాగ్రత్తలు సూచించారు ఈ సమావేశంలో తూప్రాన్ సీఐ శ్రీరంగ కృష్ణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు ఇప్పుడు ఏ సమయంలో ఎలాంటి సహాయం కావాలన్నా తనకు ఫోన్ చేయాలని సూచించారు కార్యక్రమంలో ఎస్సై శివానంద్ పాల్గొని మాట్లాడారు. విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం గౌరవ అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి రిటైర్డ్ ఎస్సై విద్యాసాగర్, కోశాధికారి నాగభూషణం రఘుపతి రెడ్డి, రాములు గౌడ్ భిక్షపతి గౌడ్, రాజయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన అంబేద్కర్ యువజన సంఘం

**మక్తల్ నవంబర్ 06 (జనంసాక్షి)**

మక్తల్ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 70మందికి పైగా ఉన్న డయాలసిస్ పేషెంట్లు డయాలసిస్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులకు ఓర్చుకొని నారాయణపేట, మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు వెళ్లడం జరుగుతున్నందున వెంటనే మక్తల్లో డయాలసిస్ సెంటర్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల నుండి నేరుగా నారాయణపేట, మహబూబ్నగర్ వంటి పట్టణాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి అక్కడి నుండి డయాలసిస్ సెంటర్లకు వెళ్లి డయాలసిస్ చేసుకుని తిరిగి రావాలంటే తీవ్రవేతనకు గురవుతున్నారు. వీరంతా వారానికి కనీసంగా మూడుసార్లు డయాసిస్ చేసుకోవాల్సి ఉండటంతో కనీసంగా చార్జీలకు కూడా డబ్బులు లేక డయాలసిస్ చేసుకోలేక వాళ్ళ ఇళ్ల దగ్గరే ఉండిపోతున్నారు. ఇలా దూరంగా ఉన్న నారాయణపేట మహబూబ్నగర్ వంటి పట్టణాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవడానికి కుటుంబం మొత్తం వారం పొడవునా అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ అప్పులు చేసి డయాలసిస్ చేసుకోవడం కోసం వెళ్లడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రంలో దాదాపు 30 మందికి తగ్గకుండా డయాలసిస్ పేషెంట్ల ఉన్న నియోజకవర్గంలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలోని వైద్య ఆరోగ్యశాఖ నుండి ఆదేశాలు వచ్చిన క్రమంలో అందుకు తగ్గ అన్ని అర్హతలు అప్పుడే ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఈ మక్తల్ నియోజకవర్గంలో డయల్ సెంటర్ ఏర్పాటు కాలేదు. మక్తల్లో వెంటనే 15 రోజులలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల మేము రిలే ఫాస్ట్




నిరాహార దీక్షలకు పిలుపునిచ్చి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, పోలప్ప, రామకృష్ణ, జగ్గలి రవికుమార్, మద్దిలేటి, రామకృష్ణ, కుమ్మరి కిష్టప్ప, ఎండి కలీం, లోకే తేజ వర్ధన్, ఆడం రాకేష్, జగ్గలి రమేష్, జుట్ల రామచందర్,కట్టెం సురేష్, శ్రీహరి బ్యాగరి, ముడుమాల్ మహాదేవప్ప, మాలె కట్టే శ్రీనివాస్, కుర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సృజనత్మకథను పెంపొందించే ఏకైక మార్గం యోగ ధ్యానం

**నర్వ (జనం సాక్షి):**

నర్వ మండల పరిధిలో ఉందేకోడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, మూడురోజుల యోగ శిక్షణలో భాగంగా పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని యోగ ద్వారా ఎలా అధిగమించాలి. ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించే సులువైన యోగ పద్ధతులు వివరించారు. ధ్యానం ఎలా చేయాలో అనే విషయలపై హార్ట్ఫుల్ నెస్ సంస్థ సమన్వయకర్తలు, నారాయణరెడ్డి, శివకుమార్, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం రాంరెడ్డి, ఉపాధ్యాయులు, సిఆర్పి నర్సిములు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించాలి..!



**హుస్నాబాద్ (జనంసాక్షి):**

హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో కవ్వ లక్ష్మారెడ్డి సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. అంగవైకల్యం కలిగిన సాయిబాబా దాదాపు 40 కి పైగా ఐక్యవేదికలు నిర్మించి బడుగు బలహీన ఆదివాసి వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడిన నిజమైన సామాజిక విప్లవ కారుడిగా ప్రపంచంలోని వివిధ దేశాలు పర్యటించి ప్రజాసంఘాలను ఏకం చేసి ఉద్యమ బాట పట్టించిన యోధుడిగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నియంతృత్వ విధానాలను ప్రశ్నించే వాళ్లను ప్రజల సమస్యలను రాసేవాళ్లను అర్బన్ నక్సలైట్లని ఊపా కేసులు పిడి యాక్ట్ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించి ప్రజా ఉద్యమాలను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు కానీ చరిత్రలో ప్రజా ఉద్యమాల ప్రవాహంలో నియంతల పాలన కాలగర్భంలో కలిసిన సంఘటనలు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ప్రజల వైపు నిలబడిన వాళ్లను ప్రజలే కాపాడుకొని తమ హక్కుల కోసం ముందుకు సాగాలని అప్పుడే సాయిబాబాకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వామపక్ష భావజాల ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడానికి సాయిబాబా మాదిరిగానే ఐక్య వేదికలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజా ఉద్యమాలకు సిపిఐ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. లింగమూర్తి, నిర్బంధ వ్యతిరేక కమిటీ కో కన్వీనర్ కే.రవిచందర్, డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్, పౌర హక్కుల సంఘం నాయకులు మాదాని కుమారస్వామి, విరసం నాయకులు బాలసాని రాజయ్య, చెప్యాల ప్రభాకర్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య , డాక్టర్ ఎదులపురం తిరుపతి, గడిపే మల్లేష్, కోయడ కొమురయ్య, వడ్డేపల్లి మల్లేశం, వెన్న రాజు, బత్తుల చంద్రమౌళి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌కు ఎంపికైన ఇద్దరు గీతం విద్యార్థులు





## గరిష్ట వార్షిక వేతనం 60 లక్షలు

**పటాన్చెరు నవంబర్ 6( జనంసాక్షి)**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకాలలో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యంతో విశేష విజయాలను ప్రదర్శిస్తూ, 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాలలో మరోసారి తన సత్తా చాటింది. ఆకట్టుకునే అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం రూ.60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ.51 లక్షల గరిష్ఠ వార్షిక వేతనానికి ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్‌లో సాఫ్ట్ వేర్ డెవలపర్‌గా గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకుని, రూ.60 లక్షల వార్షిక వేతనాన్ని పొందనుంది. అంతేగాక, తన తోటి విద్యార్థిని కొర్రపాటి సమీనాతో కలిసి మైక్రోసాఫ్ట్ లో రూ.51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్ వేర్ డెవలపర్‌గా ఎంపికైంది. ఈ ప్లేస్ మెంట్ సీజన్‌లో గీతం విద్యార్థుల విజయం వారి కృషిని మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాలలో కూడా గీతం విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ.22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా, పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు, డెలివరూ ముగ్గురుకి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ.4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్ మెంట్ సీజన్ పై స్పందిస్తూ, 'ఈ ఏడాది మా ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్ నవంబర్ 6 (జనం సాక్షి)**

సిర్గాపూర్ మండలం చీమల్ పాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై శివాజీ మహారాజ్ పూలమాలవేశారు. అయన తో పాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, నాయకులు యాదవరావు, బసవరాజ్, నారాయణ, బసి రెడ్డి, జ్ఞాన పాటిల్, హన్మరెడ్డి, సంతోష్, లక్ష్మణ్ ఉన్నారు.



# హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు కోహెడ గురుకుల విద్యార్థులు

**కోహెడ 06 నవంబర్ :(జనంసాక్షి):**

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 విభాగము హ్యాండ్ బాల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. బి. యశ్వంత్, ఎల్. రఘునాథ్, జె. యశ్వంత్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, పిడి జి అరవింద్, పిఈటి ప్రవీణ్ క్రీడాకారులను అభినందించారు.ముమ్ముందు రానున్న రోజులలో క్రీడాలలో పాల్గొని పాఠశాలకు పేరు ప్రాఖ్యతులు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్



**టేక్మాల్ నవంబర్ 6 (జనం సాక్షి)**

టేక్మాల్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఆకస్మికంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పశువులకు కాలానుగుణంగా వేయవలసిన వ్యాక్సినేషన్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సేవల విభాగం పశు సంవర్ధక కార్యకలాపాలను మెరుగుపరచడం మరియు విస్తరించడం మరియు నాణ్యమైన పశువైద్య సేవలను అందించడంపై దృష్టి పెట్టాలన్నారు. డిపార్ట్‌మెంట్ డెయిరీ (పాల ఉత్పత్తులు) మరియు పశుగ్రాసం, పౌల్ట్రీ, పందుల పెంపకం మరియు మేకల పెంపకం, ఉత్పత్తులు, శిక్షణ మరియు ఆరోగ్య సేవల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే

## అదనపు కలెక్టర్ నగేష్



**చిలప్ చేడ్‌నవంబర్ 06 (జనంసాక్షి)**

మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలో సమర్ధవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే కొనసాగుతుందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం గ్రామంలో, క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టీక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు గణకులకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్‌ను తీసుకొని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ ముసాదిక్, డిఎల్‌పిఓ సాయిబాబా ఏపీవో శ్యాం కుమార్ సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేలో జాగ్రత్తలు తీసుకోవాలి



**ఝరాసంగం, నవంబరు 6(జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వేను సక్రమంగా చేయాలని, అందులో ఏలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని పంచాయితీ కార్యలయం ఆవరణలో సమగ్ర కుటుంబ సర్వేను ఆయన ప్రారంభించారు. ఉ పాధ్యాయులకు, ఎన్యూమరేటర్లకు కుటుంబ సర్వే పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యాజమాని వివరాలను తెలుసుకోని సరిగ్గా ఉన్నాయా లేవా అని పరిశీలించిన తరువాతే నమోదు చేయాలన్నారు. అదే విధంగా మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. రికార్డులను, సిబ్బంది హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మెన్ శివకుమార్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ,మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపిడివో సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతురావు, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్

**చిలప్ చేడ్ నవంబర్ 06 (జనంసాక్షి)**
రైతులకు నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది ఆదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. చిలప్ చేడ్ మండలంలోని చండూరు గ్రామం బుధవారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 2500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు ప్రక్రియ సవ్యంగా జరగాలని, సరైన తేమ శాతం తోనే కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లయితే మద్దతు ధర లభ్యం అవుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**చేర్యాల అక్టోబర్ 06 (జనంసాక్షి) :**
అక్రమంగా రవాణా చేస్తున్న 10 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని సిద్దిపేట టాస్కోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బుధవారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో మోతే నరేష్ అనే వ్యక్తి టీఎస్ 36టీ0667 గల ఆటోలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు వెళ్లి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.




## కుల గణ సర్వేలో పేరు చివర ముదిరాజ్‌గా నమోదు చేసుకోవాలి

### తెలంగాణ ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిల్లి నర్సింలు

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 06 (జనం సాక్షి)**
సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కుల గణన సర్వేలో ముదిరాజ్ లలో వివిధ వర్గాలు ఉన్న కూడా ముదిరాజ్ అని నమోదు చేపించుకోవాలని, ఇప్పుడే ముదిరాజుల సంఖ్య తెలుస్తోందని అన్నారు. ముదిరాజ్‌లలో ఉండే మూతిరాజు, తెనుగా అనే పేర్లతో గతంలో పిలిచేవారన్నారు. అలా కాకుండా ప్రతి ఒక్కరూ తమ పేరు చివర ముదిరాజ్ అని సర్వేలో నమోదు చేసుకున్నట్లు ఐతే ముదిరాజ్‌ల సంఖ్య తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్, నంగునూరు సిద్దిపేట అర్బన్ సిద్దిపేట రూరల్ మండలాల అధ్యక్షులు పిల్లి నారాయణ సిద్ధిరాములు నర్సింలు ,బైరి సాయిచరణ్ ముదిరాజ్, దుర్గం రాజు , వెంకటేష్ ,నీలం రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఒకరు మృతి

**చిన్నశంకరంపేట:నవంబర్ 6 (జనం సాక్షి)**
అనారోగ్యం కారణంగా ఓ వ్యక్తి చెట్టు ఉరివేసుకుని బుధవారం మృతి అందినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. కొర్విపల్లి గ్రామానికి చెందిన ముత్తిగల లాలు (25) అనారోగ్యకాండంగా ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు దీంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేస్ నమోదు చేశారు తన వ్యవసాయ పొలంలో టేకు చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై తెలిపారు.





## సీఎం సహాయనిధి బాధితులకు అండ

### సీఎం ఆర్ ఎఫ్ చెక్కుపంపిణి చేసిన రాకేష్ షేట్కార్

**నాగల్గిద్ద నవంబర్ 06 (జనంసాక్షి)**
సీఎం సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి రాకేష్ షేట్కార్ అన్నారు. బుధవారం నాగల్గిద్దా మండలం లోని మోర్గి గ్రామనికి చెందిన మళగే శ్రీకాంత్ కు రూ. 41,500 రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను రాకేష్ షేట్కార్ యువనేత సాగర్ షేట్కార్ కలిసి భాదితునికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచడం జరిగిందని అన్నారు. వారితో పాటు నాగల్గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, శివకాంత్ పటేల్, మనోజ్ పటేల్, సంతోష్ పటేల్, నాగేష్ చారి, సోఫి రహిమాన్, ఓంకార్ స్వామి, ఖలేదు ,గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సమస్యలను నివృత్తికి కంట్రోల్ రూమ్ ప్రారంభం

### అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ బ్యూరో, నవంబర్ 6 (జనం సాక్షి ):**
వరి ధాన్యం కొనుగోలు మరియు పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించడానికి కొనుగోలు సమస్యలు ఎక్కడైనా ఏర్పడిన పక్షంలో కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసినట్లయితే కంట్రోల్ రూమ్‌లో రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని వెంటనే సమస్య నివృత్తి చేసి రైతులకు కొనుగోలు ఇబ్బంది లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని సిబ్బంది విధుల్లో ఉంటారని రైతులు ఎటువంటి సమస్యలు ఉన్న తెలుపవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డిసిఎస్ఓ సురేష్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సర్వే పరిశీలన

**చిన్నశంకరంపేట నవంబర్ 6(జనం సాక్షి)**
ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుండి ప్రారంభమైంది. సర్వే చేయడానికి శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన ఇంటింటికి తిరుగుతున్నారు. మెదక్ ఆర్డిఓ రమాదేవి చిన్నశంకరంపేటలో సర్వేను పరిశీలించారు. ఇంటింటికి స్టిక్కర్లు వేసి కుటుంబ సభ్యుల వివరాలు రాయాలని తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి, పుష్ప వేణి, ఎస్సీ కాలనీలో కుటుంబ సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో దామోదర్, తదితరులు పాల్గొన్నారు

# ఊరూరా కుల గణన..!

**ఉత్సాహంగా హాజరైన ప్రజానీకం..!**

**న్యాల్ కల్, నవంబర్ 06, (జనం సాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కుల గణన కార్యక్రమానికి ఆయా గ్రామాల్లో ప్రజానీకం ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం మండలంలోని రేజింతల్ గ్రామంలో కుల గణన కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. తహసిల్దార్ భూపాల్, ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీఓ సురేష్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో కుల గణన కార్యక్రమం కొనసాగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ముందస్తుగా నిర్దేశించిన అధికారుల



బృందం ఇంటింటికి వెళ్లి వివిధ అంశాలను పరిశీలించిన అనంతరం సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుల గణన కార్యక్రమాన్ని నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందే లక్ష్యంగా ప్రభుత్వం కుల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని, అధికారుల బృందానికి సంపూర్ణంగా సహాయ సహకారాలు అందించి సమాచారం ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి. శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రేజింతల్ గ్రామంతో పాటు న్యాల్ కల్, మెటల్ కుంట, మామిడిగి, హద్దునూర్, డప్పు ర్, చాల్కి, రాఘవపూర్, చీకూర్తి, మిర్జాపూర్ (బి), తదితర గ్రామాల్లో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరై కుల గణన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గౌసోద్దీన్, పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఇప్పపల్లి నర్సింలు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6(జనం సాక్షి)**

వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు ఆలయ కమిటీ ఈవో శివ రుద్రప్ప ఇప్పపల్లి నర్సింలు కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి శ్రీ వీరభద్ర స్వామి దర్శించుకోవడం జరిగిందన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆయన వెంట కంది మల్లికార్జున్, రామోజీ, నవీన్‌లు ఉన్నారు.



## పోలీసు జాగిలంతో వాహనాల తనిఖీ

**మునిపల్లి,నవంబరు 6(జనం సాక్షి ):**

మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద బుధవారం నాడు పోలీసు జాగిలంతో ఎస్సై రాజేష్ నాయక్ తమ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. అక్రమ గంజాయి, నార్కో టిక్స్, డ్రగ్స్ తరలించే వాహనాలను గుర్తించడానికి ఈ మెగా వెహికల్ చెకింగ్ నిర్వహించమన్నారు.



## తండ్రి సమాధికి నివాళులర్పించిన యువనేత సాగర్ షేట్కార్

**నాగల్గిద్ద నవంబర్ 06 (జనంసాక్షి)**

నారాయణఖేడ్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సోదరుడు కమలాపూర్ నీటి సంఘం మాజీ చైర్మన్ కీర్తిశేషులు అమర్నాథ్ షేట్కార్ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి వ్యవసాయం క్షేత్రంలో గల సమాధికి కుమారుడు యువనేత సాగర్ షేట్కార్,భార్య ప్రభావతి షేట్కార్,శ్రీదేవి షేట్కార్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు శివకాంత్ పటేల్, సంతోష్ పటేల్, సంగమేష్ పటేల్, సోఫి రహిమాన్, నగేష్ చారి, పండరి చారి, సాయి చరణ్, క్యాస సంగమేష్, మాజీ ఎంపీటీసీ మారుతీ, బక్షిరామ్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**మునిపల్లి,నవంబరు 6(జనం సాక్షి):**



హైదరాబాద్ నుంచి గుజరాత్‌కు తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. బుధవారం నాడు కెఎ38 7115 నెంబర్ గల లారీలో బియ్యం తరలిస్తుండగా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. సివిల్ సప్లై అధికారి స్వరూప తమ సిబ్బందితో తనిఖీ నిర్వహించి 199.30కేజీల బియ్యంను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఎస్సై రాజేష్ నాయక్ లారీ ఓనర్, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుల గణనతో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుంది

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**మెదక్ బ్యూరో / నర్సాపూర్, నవంబర్ 6 (జనం సాక్షి ):**

కులగణనతో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ అన్నారు. జిల్లాలోని నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన కుల గణన సర్వే బుధవారం ప్రారంభోత్సవంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కుల గణన చేస్తామని గత ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చాము. ఇచ్చిన హామీని నేర వేరుస్తున్నామన్నారు. నేడు కుల గణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజలు కూడా కుల గణనకు పూర్తి



స్థాయిలో సహకారం అందించాలని కోరారు. నేటి నుంచి ఈనెల 8 వరకు మూడు రోజులపాటు ఇండ్ల జాబితా నమోదు (హౌస్‌లిస్టింగ్) కార్యక్రమం చేపడుతారు అన్నారు. గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ ఎంపీడీఓ, రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ బ్రెయిన్ యోగాతో ఆరోగ్యానికి ఎంతో మేలు

**అల్లాదుర్గం నవంబర్ 6 (జనం సాక్షి)**

సూపర్ బ్రెయిన్ యోగాతో ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని యోగా తో బహుళ ప్రయోజనాలు కలవని అంతర్జాతీయ యోగా నిపుణులు జీవన్ రావు విద్యార్థులకు సూచించారు. బుధవారం అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి యోగా దోహద పడుతుందని ,సూపర్ బ్రెయిన్ యోగతో ఆరోగ్యంతో పాటు మేదస్సు ఉత్తేజమై విద్యకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రార్థన సమయంలో విద్యార్థులచే యోగా చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. విద్యార్థులచే 14 రౌండ్ల సూపర్ బ్రెయిన్ యోగ చేయించారు. రాష్ట్ర అంతర్జాతీయ సదస్సులో బ్రెయిన్ యోగ అంశంపై సమర్పించిన పరిశోధన పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలతో నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపన్యాసకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ యోగా నిపుణులు అందే జీవన్ రావు జిల్లాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా బ్రెయిన్ యోగ అంశంపై అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలని, ఏకాగ్రత పెరిగి చదువుకు చదువుకు ఎంతో



ఉపకరిస్తుందని తెలిపారు. సందర్భంగా యోగా నిపుణులు జీవన్ రావు ను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారం, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాకింగ్‌కి వెళ్ళిన వ్యక్తిని ఢీకొన్న టిప్పర్

**తూప్రాన్ నవంబర్ 6( జనం సాక్షి):**

తెల్లవారుజామున వాకింగ్ వెళ్లిన మాజీ విఆర్ఓ టిప్పర్ లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించిన ఘటన తూప్రాన్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ శివానంధం తెలిపిన వివరాల ప్రకారం .తూప్రాన్ కి చెందిన మాజీ విఆర్ఓ దేవయ్య 58 ప్రతీ రోజు లాగే ఉదయం 5 గంటలకు వాకింగ్ కి వెళ్తుండగా నాగులపల్లి బ్రిడ్జి వద్ద హైదరాబాద్ నుండి నాగులపల్లి వైపు వెళ్తున్న టిప్పర్ లారీ బలంగా ఢీ కొనడంతో తీవ్ర రక్త గాయాలతో చికిత్స పొందుతూ మరణించాడు అని తెలిపారు. అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన లారీ డ్రైవర్ చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బార్య బుధమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

### మెదక్ ఆర్డిఓ రమాదేవి

**చిన్నశంకరంపేట నవంబర్ 6 (జనం సాక్షి)**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేటి నుండి ప్రారంభమైంది. కాగా సర్వే చేయడానికి శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్ లో బుధవారం ఇంటింటికితిరుగుతున్నారు. ఆర్డిఓ రమాదేవి సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇంటింటికి స్టిక్కర్లు వేసి కుటుంబ సభ్యుల వివరాలు రాయాలని తెలిపారు. ఎంపీడీవో దామోదర్, ఎంపీఓ గిజ్జారాణి, పాల్గొన్నారు



## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన జంబిగి కాంగ్రెస్ నాయకులు

**రాయికోడు, నవంబర్ 6 (జనం సాక్షి)**

మండల పరిధిలోని జంబిగి కె గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బుధవారము జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య ను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంజయ్య అంచే లంచేలుగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్, మాజీ ఉప సర్పంచ్ దేవదాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు శ్రీనివాస్, కె పాండు, జి విట్టల్, ఒగ్గు విట్టల్, ఒగ్గు శివరాజ్, ఎన్ దత్తు, కే విష్ణు, వి అంజన్న, దయానంద్, బాలప్ప, బి విత్తల్, శ్రీకాంత్, రాజు, బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## తాళం వేసిన 8 ఇళ్లలో చోరీ

**వెల్దుర్తి నవంబర్ 6 (జనం సాక్షి):**

మండలంలోని ఉప్పు లింగాపూర్ గ్రామంలో దొంగలు హల్చల్ చేశారు. ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి 8 ఇండ్లలో చోరీ చేశారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సత్తి వినోద ఇంట్లో నుండి రూ 50 వేల నగదు, 35 తులాల వెండి పట్టీలు, అపహరించిచారు. నరసింహులు ఇంట్లో రెండున్నర తులాలబంగారం, తోపాటురూ 1,50,000 నగదు, ఏమైనా అమ్మ ఎత్తుకెళ్లిసత్తి పెద్ద పోచయ్య ఇంట్లో రెండు తులాల బంగారు నగలు, 17 తులాల వెండి పట్టీలు, రూ 50 వేల నగదు, కుంట్ల ముత్యాలు ఇంట్లో అద్దతులం బంగారపు కమ్మలు, ఐదు తులాల వెండి ఆభరణాలను అలాగే, చాకలి వెంకటయ్య, వాంఛ లక్ష్మారెడ్డి, తలకొక్కుల దత్తు, శ్రీనివాస్ ఇళ్లకు వేసిన తాళమును దొంగలు పగలగొట్టి చోరీ చేశారు. ఈ సంఘటన స్థలానికి పోలీసులు క్యూస్ టీం చేరుకొని వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు మండలంలో పోలీస్నిగా పూర్తిగా విఫలమైందని గత కొన్ని రోజులుగా చాలా గ్రామాలలో ఆకతాయిలు చోరీలకు పాల్పడుతున్న పోలీసులు మాత్రం నిమ్మకు మీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు అక్టోబర్ మాసంలో వెల్దుర్తి పట్టణంలో ఒకటే రోజు ఐదు ఇండ్లలో చోరీ ఘటన మరువక ముందే ఇలాంటి సంఘటన జరగడం పోలీసుల పనితీరుపై ప్రజలంతా ఆగ్రహంగా ఉన్నారు

## మాదిగలను నమ్మించి మోసం చేసిన రేవంత్ సర్కార్

- **ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయవద్దు**
- **ఈనెల 7న జరిగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి**
- **మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ మాదిగ.**



**కల్వకుర్తి నవంబర్ 6(జనం సాక్షి)**

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 7 న జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మ యుద్ధం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సదస్సు జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కల్వకుర్తిలో మాదిగ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి,మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి ఉప వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అయితదని మాదిగలు ఎంతో సంతోషించారు అని రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు.విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 7న మహబూబ్ నగర్ లో జరిగే మాదిగల ధర్మ యుద్ధ సదస్సును మాదిగ మాదిగ ఉపకులాలు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యల భారత్ మాదిగ, జిల్లా అధ్యక్షులు తుడం కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా కన్వీనర్ నాయకులు శేఖర్ మాదిగ, రాఘవేందర్ మాదిగ, రవితేజ మాదిగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే

### 175 కుటుంబాలు ఒక బ్లాకు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను సులభతరంగా చేపట్టేందుకు 175 ఇళ్లను ఒక బ్లాకుగా విభజించి ఎన్యుమరేటర్లకు కేటాయించారు. ఈ బ్లాకుల విభజన ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జరిగింది. సెన్సెస్ డైరెక్టర్ నుంచి ఎన్యు మరేషన్ బ్లాక్(ఈబీ) మ్యాపులు తీసుకుని బ్లాకులను విభ జించారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన బ్లాకులోని ప్రతి ఇంటిని సర్వే చేయాలి. అనంతరం సర్వే పూర్తి చేసినట్లు స్టిక్కర్ అంటిస్తారు. ఎన్యుమరేటర్లు సర్వే పూర్తి చేసిన తర్వాత ఆ సమాచారంలోని 10 శాతం కుటుంబాలను ర్యాండమ్‌గా ఎంపిక చేసి వాటిని సూపర్‌వైజర్లు మరోమారు తనిఖీ చేసి ఎన్యుమరేటర్ పనితీరును అంచనా వేస్తారు. ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. సేకరించిన కుటుంబాల వివరాలను ఏ రోజుకారోజు కంప్యూటర్లలో ఎంట్రీ చేస్తారు. ఈ ఎంట్రీనే అత్యంత కీలం కానుంది. డేటా ఎంట్రీలో పొరపాట్లు దొర్లితే సర్వే స్వరూపం మారిపోతుంది. అందుకే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సర్వేకు ప్రతి జిల్లాలో నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్‌ను ప్రభుత్వం నియమించింది. సర్వే నిర్వహణలో రోజువారీ పురోగతిని ప్రణాళిక శాఖకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల లోపు పంపాలి. ఈ నెలాఖరు నాటికి సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించడంతో ఆ మేరకు జిల్లా కలెక్టర్లు కార్యాచరణను రూపొందించడంతో గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరిగింది.

## సిపిఎం మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్**

**వీపనగండ్ల, నవంబర్ 6 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల కేంద్రంలో బుధ వారం సిపిఎం పార్టీకి మండల సమావేశ ం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ..సిపిఎం వనపర్తి జిల్లా మూడవ మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10,11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10 వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరవు తున్నట్లు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,టీ.సాగర్ పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని, కృష్ణానది తీరాన ఉన్న లిఫ్టులను పునరుద్ధరించాలని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, జూరాల చివరి ఆయకట్టు చిన్నంబాయి, వీపనగండ్ల మండలాల కు సాగు అందించాలని వారు డిమాండ్ చేశారు. సింగో టం– గోపల్ దిన్నె లింకు కెనాల్ భూ నిర్వాసితులను ప్రభుత్వము ఆదుకోవాలని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పింఛన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రైతులు, కూలీలు, కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచర ణ రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎం.నాగిరెడ్డి, బాలస్వామి, మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి, మండల నాయ కులు మహబూబ్ పాషా, ఆర్.మౌలాలి సర్పంచ్, రవి ప్రసాద్, సి.హెచ్. వెంకటయ్య, ఆశన్న, వి.కృష్ణయ్య, బాల గౌడ్, ఖాజా హుస్సేన్, నిరంజన్, లక్ష్మణ్, ఆది, రాముడు, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి జిల్లా సభ్యత్వ సభ్యుడిగా మల్లేష్ యాదవ్

**కొండాపూర్ నవంబర్ 6 (జనం సాక్షి)**

టిడిపి సభ్యత్వ నమోదు ఆడ్ హాక్ కమిటీ జిల్లా సభ్యుడిగా మల్లేష్ యాదవ్ ను నియమించినట్లు టిడిపి ఒక ప్రకటనలో తెలిపింది. కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్ కు టిడిపి చీఫ్ చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టిడిపి జిల్లా కమిటీ సభ్యత్వ నమోదులో సభ్యుడిగా నియమించింది. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ టిడిపి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ప్రతి గ్రామ గ్రామాన తిరిగి టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేయిస్తానన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు




**మఖ్తల్ నవంబర్ 06 (జనంసాక్షి)**

ఈనెల 5 న మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని కవిత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి ఐ జెంపులో ద్వితీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన కవిత ఈ నెల 14 నుండి 16 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి గురుకుల పాఠశాలల అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొంటుందని అన్నారు. అలాగే ఈ నెల 1 నుండి 3 వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో సంగంబండ గురుకుల పాఠశాల విద్యార్థిని నందిని పాల్గొని ద్వితీయ స్థానం పొంది వెండి పతకం సాధించినట్లు తెలిపారు. అలాగే గత నెలలో జాతీయస్థాయి 14 సంవత్సరాల లోపు చెస్ లో ప్రగతి పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు. ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము, శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసము సమాజంలో గౌరవము ఉంటుందని ఆమె తెలిపారు. మా గురుకుల పాఠశాల బాలికలు రాష్ట్రస్థాయిలో రానిస్తున్నందుకు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, మా విద్యార్థినులకు ఉచితంగా క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తున్న విశ్రాంత పిఈటి బి.గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయనను అభినందించారు. మా పాఠశాల విద్యార్థులకు క్రీడల్లో రాణించడానికి కావలసిన క్రీడా సామాగ్రిని ,క్రీడా దుస్తులను, వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందజేస్తానని ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన కవితను, రాష్ట్రస్థాయి క్రీడలలో వెండి పతకము సాధించిన నందినిని, జాతీయస్థాయి చెస్లో పాల్గొన్న ప్రగతిని,అందుకు కృషిచేసిన కోచ్ బి.గోపాలమును, పీఈటీలు శ్రీలతను,వేదవతిని ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

# కలెక్టర్‌ను కలిసిన యాదవ సభ నాయకులు




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సదరు ఉత్సవాలను జిల్లాల వారీగా ప్రభుత్వ పరంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించదాన్ని హర్షిస్తు బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు. మర్యాదపర్వకంగా కలిసి బోకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆమె సూచన మేరకు ఈ నెలలో జిల్లా కేంద్రంలో సదరు ఉత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి సదస్సును ఈ నెల 9న స్థానిక సిటిజెన్ క్లబ్ ఆవరణలో పతంజలి యోగ సమితి కేంద్రంలో జరుగుతుందని దానికి ఆర్డీవో ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ ఇతర పెద్దలు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు జరిగే సదర్ సన్నాహక సదస్సుకు జిల్లాలోని మండల స్థాయి నాయకులు కుల సంఘాల పెద్దలు విధిగా హాజరై సదర్ ఉత్సవాన్ని జిల్లా కేంద్రంలో మొదటిసారిగా పెద్ద ఎత్తున జరపడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు రఘువీర్ యాదవ్, తిరుపతి యాదవ్, గోపాల్ యాదవ్, మహేష్ యాదవ్, చలపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మద్దూరు నవంబర్ 6 (జనం సాక్షి)**

మద్దూరు మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామంలో శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మోమినాపూర్ గూళ్ల నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వరి పై ప్రత్యేక బోనస్ ప్రకటించి, పిఎసిఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన రైతుల కోసం కొనసాగుతుందని కొనియాడారు. దళారులను రైతులు నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో



తమ వడ్లను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ భాస్కర్, సిబ్బంది తిర్మలేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సర్వేను పరిశీలిస్తున్న డిపిఓ

**మల్దకల్ నవంబర్ 6 (జనంసాక్షి)**

మండలంలోని బుధవారం ఇంటింటి సర్వే జరుగుతున్న గ్రామాలలో డిపిఓ శ్యాంసుందర్ తాటికుంట,అమరవాయి,పెద్దపల్లి గ్రామాలను సందర్శించారు.సర్వే చేస్తున్న ప్రదేశాలలో సలహాలు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పాఠశాలలతో పనిచేస్తున్నాయి మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొనడంతో విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నారు. మూడు రోజులపాటు ఇండ్లను గుర్తించి స్టిక్కర్లు అతికిస్తారు. తర్వాత ఇంటింటి సర్వే చేసి కుటుంబ సభ్యుల పేరుతో పాటు ఆస్తి వివరాలు పూర్తిస్థాయిలో 74 ప్రశ్నలతో కూడిన ఫారంలో నింపాలి





## సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

కల్వకుర్తి నవంబర్ 06(జనం సాక్షి)

సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఈనెల 8న హైదరాబాదులోని ఆర్యవైశ్య కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను సీఎంకు అందించారు.



## 10 లక్షల చేప పిల్లల విడుదల

**పెబ్బేరు నవంబర్ 6 (జనం సాక్షి)**

వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ఆదేశానుసారం 10 లక్షల చేప పిల్లలను కాంగ్రెస్ నాయకులు వదిలారు. పెబ్బేర్ మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం వల్ల ముదిరాజ్ కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మండల యువజన అభ్యర్థి యం. రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, డైరెక్టర్ నరసింహ, మాజీ డైరెక్టర్ రాములు, బుర్రమోని రాములు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద లక్ష్మయ్య మాజీ ఎంపిటిసి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధికి అపెక్సు బ్యాంకు విరాళం డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి

**వనపర్తి,నవంబర్06(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం తరఫున ముఖ్యమంత్రి సహాయనిధికి బుధవారం రూ.1,51,01,116 విరాళం అందించినట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీచైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిసి, టీజీకాబ్ పాలకవర్గం చెక్కును అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ చైర్మన్ కె.సత్తయ్య, పలువురు డీసీసీబీ చైర్మన్‌లు డైరెక్టర్లు ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఉన్నారు.



## కంబాలాపూర్‌లో రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ రెవిన్యూ కలెక్టర్

**శ్రీరంగాపూర్ అక్టోబర్ 6 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో వనపర్తి అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ జి వెంకటేశ్వర్లు కంబాలాపూర్‌లో ఉన్న రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. కంబాల పూర్వంలో ఇండ్ల జాబితాను ఒకసారి పరిశీలించి దాని తర్వాత శ్రీరంగాపురం ఇండ్ల జాబితాను పరిశీలించారు. దాని తర్వాత మండల కార్యాలయానికి వచ్చి ధరణి పెండింగ్ ఫైళ్లను చూశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల్ తహసిల్దార్ మురళి గౌడ్ మరియు కంబాలాపూర్ పంచాయతీ ఆంజనేయులు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.